# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 12 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డిసిపి



**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లిలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని పెద్దపల్లి డిసిపి బి.రామ్‌రెడ్డి తెలిపారు. గోదావరిఖని ఒకటో, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో, మంథని, రామగిరి ఠాణాల పరిధిలో పోలింగ్ ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై అధికారులతో డిసిపి సమీక్షించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందొబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని డిసిపి స్పష్టం చేశారు. డిసిపి వెంట గోదావరిఖని ఎసిపి రమేష్, రామగుండం సి.ఐ. ప్రవీణ్‌కుమార్, ఎస్.ఐ.లు ఉన్నారు.

# భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్‌పి మహేష్ బి గితే



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల/వేములవాడ :** మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు.వీఐపీ దర్శనాల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్‌బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

**జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు.

**పోలింగ్ శాతం..**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో39,942మంది పురుషులు, 42,011మంది మహిళా ఓటర్లు, 06ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580మంది పురుషులు, 21,279మంది మహిళా ఓటర్లు, 18ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది.జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల స్వల్ప లాఠీచార్జి




**ప్రజాపక్షం/నిజామాబాద్:** పలుచోట్ల స్వల్ప లాఠీచార్జి చేశారు. గూపన్‌పల్లి 3వ డివిజన్‌లో పోలీసులు స్వల్ప లాఠీఛార్జి చేశారు. బీజేపీ అభ్యర్థి సుమలత శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థి సంధ్య నరేందర్‌రెడ్డిలకు సంబంధించిన పార్టీ కార్యకర్తలు గూపన్‌పల్లి కమాన్ వద్ద ఒకే చోటికి చేరటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా రూరల్ ఏసీపీ ప్రకాష్, ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి అక్కడికి చేరకుని అవాంఛిత ఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేసి స్వల్ప లాఠీఛార్జి చేయటంతో గొడవ సద్దుమనిగింది. అనంతరం అక్కడికి ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చేరుకుని పార్టీ శ్రేణులకు సద్ది చెప్పారు. 11వ డివిజన్ స్వల్ప ఉద్రిక్తత ఎంఐఎం, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కర్రలతో ఇరువర్గాలు దాడులకు పాల్పడ్డారు. కాగా రంగంలోకి దిగిన పోలీసులు స్వల్ప లాఠీఛార్జీ చేసి ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. 19వ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకోగా పోలీసులు రంగంలోకి దిగి ఎలాంటి గొడవలు కాకుండా భద్రత ఏర్పాటు చేశారు. 5 గంటల వరకు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, బీమ్‌గల్‌లలో ఎంత పోలింగ్ అయింది.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### పటిష్ట పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన ఎస్‌పి డా.జి.జానకి షర్మిల..

**ప్రజాపక్షం/నిర్మల్/బైంసా/ఖానాపూర్:** నిర్మల్ జిల్లా పరిధిలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. జిల్లా పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, నిరంతరం పర్యవేక్షణ కారణంగా ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మొత్తం ప్రక్రియను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు. ఉదయాన్నే ఖానాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ అక్కడ భద్రతా విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక కేంద్రాల వద్దద అదనపు బలగాలను మోహరించి,ఎవరూ అల్లర్లు సృష్టించకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అనంతరం నిర్మల్ పట్టణంలో పర్యటించిన ఎస్పీ గొల్లపేట్, నాయుడివాడ వంటి ప్రాంతాల్లోని పోలింగ్ బూతులను తనిఖీ చేశారు. ఎన్టీఆర్ స్టేడియం సమీపంలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా సందర్శించి, ఓటర్లకు కల్పించిన వసతులను, అక్కడ ఉన్న పోలీసు బందోబస్తును సమీక్షించారు. బైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన సున్నితమైన పోలింగ్ కేంద్రాలను కూడా సందర్శించిన ఎస్పీ, జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా చూశారు. ఓటర్లు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా తమ రాజ్యాంగబద్ధమైన హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కేవలం పోలింగ్ కేంద్రాలే కాకుండా, రానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం కూడా జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఎస్పీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను, సీసీటీవీ పర్యవేక్షణను పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటికీ, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినా లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యవేక్షణలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా, ఇతర పోలీసు అధికారులు పాల్గొని ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించారు.



# 'మాట' తప్పని 'తోట'

## ఆడబిడ్డ పుడితే రూ.5,016 ఆర్థిక సాయం
## ఎన్నికల హామీ నెరవేరుస్తున్న యువ సర్పంచ్

**ప్రజాపక్షం/పాలకుర్తి :** ఎన్నికల్లో ఏలాగైన గెలవాలనే ఆలోచనతో హామీలు ఇస్తారు, ఆ తర్వాత గెలిచాక వాటిని మరిచిపోతారు, ఒకవేళ ఓటర్లు గుర్తుచేసిన ఆ చూద్దామంటూ దాటవేస్తారు కొందరు ప్రజాప్రతినిధులు. అయితే తాను అందరిలాంటి ప్రజాప్రతినిధి కాదంటున్నాడు ఓ గ్రామ యువ సర్పంచి. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికల్లో తోట ప్రశాంత్ అనే యువకుడు ఘన విజయం సాధించాడు. గ్రామంలో ఏ కుటుంబం లోనైన ఆడబిడ్డ పుడితే తనవంతుగా రూ.5,016 ఆర్థిక సాయం అందజేస్తానని ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నాడు. వారం క్రితం గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రావణిరవి, కొండపర్తి మౌనికసత్యనారాయ ణలకు ఆడపిల్లలు పుట్టారు. ఈ విషయం తెలియడంతో కరీంనగర్‌లోని ఆస్పత్రులకు వెళ్లి ఒక్కొక్కరికి రూ.5,016 చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు



సర్పంచి తోట ప్రశాంత్ తెలిపారు. ఇక ముందు కూడ గ్రామంలో ఆడపిల్ల పుడితే వారికి అండగా నిలిచి ఇదేవిధంగా ఆర్థిక సాయాన్ని అందజేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాను ఇచ్చిన మాటను తప్ప కుండా నిలబెట్టుకోవడంతోపాటు ఆడపిల్లల పట్ల ప్రేమను, ఆదర్శాన్ని చూపిస్తున్న పుట్నూర్ గ్రామ యువ సర్పంచి తోట ప్రశాంత్‌ను గ్రామ ప్రజలు, మహిళలు అభినందిస్తున్నారు.


# అంగన్వాడీలో జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని బండపల్లి గ్రామం లోని రెండవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారి యశ్వర్ధన్ జన్మదిన వేడుకలు బుధవారం అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం లో చిన్నారులకు జన్మదిన వేడుకలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గర్భవతులు బాలింతలు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి ఉపాధ్యాయురాలు న్యాత పద్మ,ఆశా కార్యకర్త వసంత , చిన్నారి తల్లిదండ్రులు చందు శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం బల్దియాలో 69.32 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 272 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 69.32 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్నికలు జరిగిన 59 డివిజన్లలో మొత్తం 1,79,624 ఓటర్ల కుగాను 1,24,520 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 62,868 మంది మహిళా ఓటర్లు, 61,640 మంది పురుష ఓటర్లు, 12 మంది ఇతర ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, రామగుండం పట్టణంలోని 28వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్‌రావు, 30వ డివిజన్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, గోదావరిఖని 45వ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు ఓటు వేశారు.







# అద్దంకి దయాకర్ క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ లోని బీఆర్ ఎస్ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించిన బి ఆర్ఎస్ పట్టణ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ పై అహంకార పూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ. వెంటనే కేటీఆర్ కి క్షేమాపణలు చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి సాధించుకున్న రాష్ట్రంలో ఐ టి మంత్రిగా దేశంలోనే పేరుగాంచిన గొప్ప నాయకుడని వారిపై అసభ్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముక్కు మల్లయ్య, యండి. జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమల్లికార్జునస్వామి పట్నాలు: అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



**ప్రజాపక్షం/ముత్తారం :** అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్ద పట్నాల కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ సిరికోండ వేణుగోపాల్ రావు, గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి, యాదవ సంఘం కుల పెద్దలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో గురువారం ఉదయం నుండే శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన పట్నాల కార్యక్రమాలకుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా ఈ పట్నాల కార్యక్రమాలకు ముత్తారం సర్పంచ్ సూదాటి రవీందర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి హాజరై మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారిని గ్రామ సర్పంచ్ తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం, ఒక పూజారులు, పురోహితులు నవీన్ శర్మతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాల్గవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అక్రమ ప్రచారం బట్ట బయలు

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థి మారం కుమార్ అక్రమాలకు తెర తీసారు. ఓటు వేయాలని పోలింగ్ స్లిప్‌లపై ప్రత్యేక స్టాంప్ వేసి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారుల లాగా మారం కుమార్ భార్య మెడలో ఫేక్ ఐడి కార్డు వేసుకొని ప్రచార నిర్వహిస్తూ ఉండటాన్ని మిగతా పార్టీల నాయకులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధం. ఓటర్లను ప్రభావితం చేసి ఈ చర్య ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని వెంటనే నాలుగవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మారం కుమార్ పై ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట రాజు డిమాండ్ చేశారు.

# సార్వత్రిక సమ్మెకు దళిత హక్కుల పోరాట సమితి మద్దతు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండని ప్రజలకు, కార్మికులకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజరత్నయ్య పిలుపునిచ్చారు. 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. నరేంద్ర మోడీ మూడోసారి కేంద్ర ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇట్టి లేబర్ కోడ్ లను రద్దుచేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక హక్కులు



లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన అన్నారు. దేశంలో నేడు కార్మికులు అనుభవిస్తున్నటువంటి హక్కులను లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క దురాలోచన విధానమని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు తిప్పి కొట్టాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఒకవేళ లేబర్ కోడులు అమలు అయితే కార్మికులు హక్కులు అడగడానికి ఉండదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వేతన సవరణలు ఉండవని, జీత భత్యాలు అడగడానికి ఉండవని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కుదించడానికి చూస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, కార్మిక వర్గం ఒక తాటిపైకి వచ్చి ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# మెజారిటీ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఎగురవేస్తుంది

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణం లోని 10వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చొప్పదండి మున్సిపాలిటీని అధిక మెజార్టీతో కైవసం చేసుకోబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని చెప్పారు. చొప్పదండి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఆ పార్టీలను నమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కార్పోరేషన్లు, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పేర్కొన్నారు.

# ఉజ్వల పథకం గ్యాస్ సిలిండర్లు పంపిణీ

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** చికోడు గ్రామంలో ప్రధానమంత్రి ప్రవేశ పెట్టిన ఉజ్వల పథకంలో భాగంగా వార్డ్ మెంబర్ బాధ నరేష్ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూ చికోడు గ్రామంలో 22 గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగింది, గ్రామంలో రేషన్ కార్డు ఉండి గ్యాస్ సిలిండర్ లేని వారు ఎవరైనా అర్హులు ఉంటే అందరికీ ప్రధానమంత్రి ఉజ్వలపథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీకోడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, కర్రెడ్ల మల్లారెడ్డి, ఊరడి రాజు యాదవ్, పిట్ల ఎల్లం చర్లపల్లి సుధాకర్ రెడ్డి, గున్నాల వెంకట్ స్వామి గౌడ్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో 79 శాతం పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మున్సపల్ ఎన్నికల్లో 78.6 శాతం పోలింగ్ నమోదయ్యింది. చొప్పదండి పట్టణంలో మొత్తంగా ఓటర్లు 13916 ఉండగా 10960 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 28 పోలింగ్ స్టేషన్లలో పట్టణంలోని 14 వార్డుల ఓటర్లు ఓట్లు నమోదు చేసుకున్నారు.

అందులో మహిళలు 5731, పురుషులు 5229 ఓట్లు పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చి ఓట్లు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఓట్లు వేశారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణ, పోలీసు అధికారుల బందోబస్తుల మద్య అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేయనుండగా అభ్యర్థుల భవితవ్యం తేలనుం ది.

# మూర్మూర్‌లో కాలువల పూడికతీత

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలో మురుగు కాలువల పూడికతీత పనులను గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. కాలువల్లో పేరుకున్న మురుగు నీరు, చెత్త చెదారాన్ని జెసిబి వాహనం ద్వారా తొలగించినట్లు సర్పంచి తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు పలు వాడల్లోని కాలువల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కాలువలపై కట్టెలను, బండరాళ్లను ఏర్పాటు చేయవద్దని, ఒకవేళ ఏవరైన ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని, లేదా వారికి గ్రామ పంచాయతీ ద్వారా నోటీసు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటి వల్ల కాలువల్లో నీరు సక్రమంగా పారడంలేదని, ఎక్కడికక్కడే నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి యాదండ్ల సుమన్, పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల, వార్డు సభ్యులు మగ్గిడి చంద్రయ్య, మగ్గిడి రమ్యరమేష్, కొదురుపాక మహేందర్, లంక మధునయ్య, జూల సుమతివిజయ్, వడుకాపురం స్వప్నతిరుపతిలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అరవింద్, ధన్‌పాల్ , భూపతిరెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకుని ఎంపీ ధర్మపురి అరవింద్ బుధవారం వినాయ క్‌నగర్‌లోని 45వ డివిజన్ అప్పర్ ప్రైమరీ స్కూల్, వినాయక్‌నగర్ గణపతుల బావి వద్ద భారత్ గ్యాస్ ఏజెన్సీలో తన ఓటు ను వినియో గించుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దంపతులు హరిచరణ్ మార్వాడి పాఠశాలలో, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గూపన్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశా లలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.


## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రాజశ్రీ



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చే శారు. ప్రసూతి, రోజు వచ్చే రోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు తనిఖీ చే శారు. ఆసుపత్రిలో గర్భిణీల ప్రసూతి శాతం పెరగాలని ఖచ్చితమైన ఆదేశాలు సిబ్బందికి ఇ చ్చారు. సిబ్బంది సమయ పాలన పాటించాల ని సూచించారు. అక్కడినుంచి ఖుదావన్‌పూర్ తనిఖీ చేశారు. ఆమె వెంట డాక్టర్ స్వాతి, సిబ్బంది ఉన్నారు.

## ఉమ్మెడలో నీట మునిగిన ఉమా మహేశ్వర ఆలయం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామ శివా రులో గోదావరి నది ఒడ్డున ఉన్న పురాతన దే వాలయం ఉమామహేశ్వర శివాలయం నీటి లో మునిగింది. సుమారు వెయ్యి ఏళ్ల చరిత్ర కలిగిన, పదవ శతాబ్దంలో కళ్యాణి చాళుక్యుల పాలనలో గోదావరి నది ఒడ్డున నిర్మించిన ఆలయం ఇది. ప్రతి సంవత్సరం మహాశివ రాత్రి ఉత్సవాలు గ్రామస్తులు ఎంతోవైభవంగా జరుపుతారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయంలో సైకత లింగానికి పూ జలు చేసుకో వడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఈ శివ రాత్రి వేడుకలలో బాగంగా శివపార్వతి ఉత్సవ విగ్రహాలు ఊరేగిస్తారు. ఈనెల 16న ఉమామ హేశ్వర గోదావరి నది ఒడ్డున అన్నపూజ ఉంటాయి. పూజ కార్యక్రమాలు ప్రతిరోజు జరుగుతాయి. జాతర ఉం టుంది. అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా భక్తులు కోడె మొక్కులు చెల్లించుకోవచ్చని ఆలయ నిర్వా హక కమిటి తెలిపింది. ప్రతి సంవత్సరం వర్షా కాలంలో మునిగిపోవడం మామూలే.



# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలో మున్సిపల్ ఎన్ని కలు ప్రశాంతంగా ముగిశాయి. బోధన్ పట్టణంలోని 38 వార్డులలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38 వార్డు లలో బోధన్ మున్సిపల్ పోలింగ్ 68.64 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు. పట్టణంలోని కొన్ని వార్డులలో స్వల్ప ఉద్రిక్తత జరిగినప్పటికీ పోలీస్ సిబ్బంది అప్రమత్తమై సజావుగా పోలింగ్ జరిగేలా తగు చర్యలు తీసుకున్నారు. దొంగ ఓట్లు వేసేందుకు పాల్పడ్డ వారి వద్ద సరైన గుర్తింపు కార్డులు ఉన్నాయా..? లేదా..? అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు అక్క డికి చేరుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి వేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలాచర్యలు తీసుకున్నారు.

# మంగల్‌పహాడ్ పగిలిన మిషన్ భగీరథ పైప్..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు భారీగా వృధా అయ్యింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో ప్రధాన పైప్‌లైన్ పగల డంతో నీరంతా రోడ్లపైకి చేరింది. పైప్ పగిలిన ధాటికి నీరు ఉవ్వెత్తున ఎగిసిపడుతూ కాలనీ మొత్తం జలయ మైంది. దీంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయి చెరువును తల పించింది. పాఠశాల పరిసరాల్లో నీరు నిలవడంతో అటు విద్యార్థులు, ఇటు స్థానిక కాలనీ వాసులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో రోజురోజుకు తాగునీటి ఎద్దడి పెరుగుతుంటే.. ఇలా భారీగా నీరు వృథా కావ డంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలా నీరు వృథా కావడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధి కారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మ తులు ప్రారంభించారు. పైప్‌లైన్ బాగు చేసి నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా ప్రభుత్వం పేదింటి కలలను నెరవేరుస్తుంది



**ప్రజాపక్షం/మోర్తాడ్:** గత ప్రభుత్వం మూడు లక్షల తప్పుడు ధ్రువ పత్రాలను నమ్మి ఇండ్లు కూలగొట్టుకున్న ప్రజలకు ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజా ప్రభుత్వం ఆదుకుందని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియో జకవర్గ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. బుధ వారం మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలోని యామ రాధిక గంగ మోహన్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదింటి కలలను నెరవేరుస్తుందని సునీల్ కుమార్ అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమీపంలో మూడు లక్షల డూప్లికేట్ ప్రోసిడింగ్‌లు ఇచ్చి మోసం చేసిందని సునీల్ కుమార్ అన్నారు. ఆ మోసాన్ని నమ్మిన ప్రజలు తాము ఉంటున్న గూడును కూడా కూలగొట్టుకొని రోడ్డు పడ్డారని, కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే అలాంటి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఇంటి నిర్మాణా లను పూర్తి చేయించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకొని అందు కుందని సునీల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేయండి

ఏవో హరీష్ కుమార్

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు గాండ్లపేట్, వడ్యాట్, దొన్‌పాల్, సుంకెట్, తిమ్మాపూర్, పాలెం, దొన్కల్, ధర్మోరా, శెట్పల్లి తదితర గ్రామాల్లోని రైతులు పండిస్తున్న వివిధ రకాల పంటల పేర్లను తప్పనిసరిగా మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ కార్యాల యంలో నమోదు చేసుకోవాలని మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ తెలి పారు. వ్యవసాయ కార్యాలయంలో పంటల వివ రాల నమోదు చేసుకొనట్లయితే వేసంగి, వారి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించినప్పుడు వ్యవసాయ కార్యాలయంలో పంట వివరాలు లేక రైతులు ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుందని, కావున దీని దృష్టిలో ఉంచుకొని మండలంలోని ఆయా గ్రామాల రైతులు తప్పనిసరిగా పంట వివ రాలను వ్యవసాయ కార్యాలయంలో వెంటనే నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని పోలింగ్ కేంద్రా లను సబ్ కలెక్టర్ వికాస్ మహాతో పరిశీలించారు. 34,36వా ర్డులలోని పోలింగ్ కేంద్రాలతో పాటు 46, 48వ పోలింగ్ బూత్‌ను సైతం సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహి స్తున్న తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఉద్రిత లకు తావు లేకుండా సజావుగా ఎన్నికల పోలింగ్ జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ వికాస్ మహాతో అధి కారులకు సూచించారు.



## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన..



**ప్రజాపక్షం/తానూర్ :** గ్రామ ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యం అని తానూర్ గ్రామ సర్పంచ్ జాదవ్ సుగంధ బాయిమాధవరావు పటేల్ అన్నారు.బుధువారం మండల కేంద్రంలో 12వ వార్డులో..మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం ఉప సర్పంచ్ ఫారూఖ్,మాజీ సర్పంచ్ జాదవ్ మాధవరావు పటేల్,వార్డు మెంబర్లు పవార్ సాయినాథ్,గజానంద్, వాజీద్, పండిరి,రామ్ ప్రసాద్,స్థానిక నాయకులతో కలిసిభూమి పూజ చేశారు.గ్రామ అభివృద్ధికి దాతల సహాయ,సహకారాలు ఉండా లని,వారు కోరారు.ఈ కార్యక్రమంలో దేవదాస్ పటేల్,రఫీక్,పవర్ భగవాన్ ,కరీం, సోమేశ్, నాయమ్ ,యోగే ష్,నాగేష్,అక్బర్,అలీ ఖాన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైంసాలో శాంతియుతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికలు..

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు..



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ జిల్లాలో మున్సిపల్ ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో బైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన 21వ వార్డు పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పరిశీలించారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సజావుగా మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతు న్నాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.ఈ పర్య వేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు బైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీనేత సయ్యద్‌హైదర్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్థానిక పోలింగ్ కేంద్రంలో సామాన్యుడిలా క్యూలైన్‌లో నిలబడి ఆయన ఓటు వేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమ ని,మెరుగైన విద్యా, వైద్యం,మార్పు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత చురుగ్గా పా ల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పోరేషన్, నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలకల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల అల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో అర్హులైన ఓటర్లు నిర్ణీత సమయంలోగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలలోపు పోలింగ్ కేంద్రం గేటు మూసి లోపల ఉన్న వారి ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పిఓలు,ఏపిలు, ఓపిఓలు, వీడియో స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి, మీడియా సెల్, ఇతర ఎన్నికల



సంబంధిత సిబ్బందిని అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు అవసరమైన తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీంగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పిఎస్ఆర్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గం టలకు మంచిర్యాల హైటెక్‌సిటిలో మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఆలోచనతో వినియోగించుకోవాలని కోరారు.

## రేపు కార్గో వస్తువుల వేలం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఆర్టీసి కార్గోలో వినియోగదారులు తీసుకువెళ్ళలేని వస్తువులను ఈ నెల 13న శుక్రవారం రోజున మంచిర్యాల కార్గో ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ పార్సల్స్‌ను తీసుకోకపోవడం వల్ల కొన్ని వస్తువులు అలాగే ఉన్నాయన్నారు. అటువంటి వాటిని వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంచిర్యాల చుట్టు పక్కల ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వేలం సాయంత్రం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.

## అడవిలోకి వెళ్లొద్దు డీఎఫ్ఓ హెచ్చరిక ..

**ప్రజాపక్షం/బోథ్ :** మహారాష్ట్ర తెలంగాణ అంతరాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి దాడిలో మహారాష్ట్రకు చెందిన కొంత మంది వ్యక్తులు మృతి చెందినట్లు జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పటేల్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నష్టం జరగకుండా ఉండేందుకు బోథ్ అడవి ప్రాంతంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలు అడవిలోకి వెళ్లవద్దని తెలిపారు.కట్టల సేకరణ,పశువుల మేతకు,అటవీ ప్రవేశ అటవీ ఉత్పత్తుల సేకరణ పనులకు వెల్ల వద్దని తెలిపారు.అత్యవసర సమయాల్లో బోథ్ ఫారెస్ట్ ఆఫీస్ ను 8500074648 సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ విభాగ అధికారి చిన్న బుసా రెడ్డి,బోథ్ అటవీ పరిధి అధికారి ప్రణయ్ లు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/ జైపూర్ :** ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జైపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ కోరారు. బుధవారం జైపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాగర్ రావు కాంప్లెక్స్ నుండి దుబ్బపల్లి బస్ స్టాప్ వరకు రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను పంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు.కిరాణా షాపులు, చికెన్ సెంటర్ల నిర్వాహకులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. షాపుల నుండి వచ్చే చెత్తను నిర్దేశించిన చోటనే వేయాలని, రోడ్లపై వేస్తే యజమానులకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్



కూన భాస్కర్ పేర్కొన్నారు. గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రావణ్, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పటిష్ఠతకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ శాసనసభ పక్ష నేత (బీజెఎల్పీ)నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.బుధవారం ఉదయం పట్టణంలోని 35వ వార్డు పరిధిలోని గాజులపేటలో గల పోలింగ్ బూత్ నెంబర్ 123(పంచశీల్ కాలేజీ)కి ఆయన విచ్చేశారు.సాధారణ ఓటర్లతో కలిసి వరుసలో నిలబడి ఆయన తన ఓటు వేశారు.ఓటు వేసిన అనంతరం ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది అత్యంత పటిష్టమైన ఆయుధమని,పట్టణ భవిష్యత్తును,అభివృద్ధిని నిర్దేశించే శక్తి ఓటుకే ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం



మరింత బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత,విద్యావంతులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికలు..

అధికారుల పర్యవేక్షణ

పోలీసుల పటిష్ట బందోబస్తు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా,ముగిసిందని ఎన్నికల అధికారులు తెలిపారు.పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు,నిరంతర పర్యవేక్షణ కారణంగా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్,ఆధ్వర్యంలో ఖానాపూర్ కడెం,పెంబి,దస్తురాబాద్,మండలాలకు చెందిన పోలీస్ అధికారులు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.పట్టనంలోని జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ జానకి షర్మిల సందర్శించారని ఈ సందర్భంగా అక్కడా భద్రతా విధుల్లో ఉన్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.మున్సిపాలిటీలో గల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఉదయం నుండి చూపారని, ఎన్నికల సరళి పూర్తిగా ప్రశాంతంగా జరిగిందని సూచించారు.ఎన్నికల విధుల్లో మున్సిపల్ రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ గ్రామంలో గ్రామ సభా..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దులాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దడిగే జయ లలిత భోజన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.రానున్న వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు రాకుండా నివారణ పై చర్చ చేయడం జరిగిందని అలాగే గ్రామంలోని నెలకొన్న సమస్యలపై చర్చ జరపడం జరిగిందని తెలియజేశారు.పంచాయతీ కార్యదర్శి రాజు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన మంత్రి వివేక్

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



**ప్రజాపక్షం / చెన్నూర్ :** మంత్రి హోదాలో ఉండి ఎన్నికల నిబంధనలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరించడం సిగ్గుచేటని మాజీ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధ్వజమెత్తారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో మంత్రి వివేక్ వైఖరిని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పోలింగ్ బూత్‌ల వద్ద తిరుగుతూ ఓటర్లను ప్రలోభపెట్టడం మంత్రి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. మున్సిపాలిటీలోని రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బహిరంగంగా డబ్బులు పంచుతుంటే ఎన్నికల కమిషన్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మంత్రి స్వయంగా నిబంధనలను ఉల్లంఘిస్తుంటే అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం శోచనీయమన్నారు. ఈ అక్రమాలపై ఆధారాలతో సహా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మంత్రిపై, కాంగ్రెస్ అభ్యర్థిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార మదంతో ఓటర్లను కొనాలనుకోవడం సాధ్యం కాదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్.. యాప్‌తో ఇబ్బందులు దూరం

వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న




**ప్రజాపక్షం/కౌటాల :** ఫెర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ వినియోగం ద్వారా రైతులు ఎరువుల కొనుగోలులో ఎదురయ్యే ఇబ్బందులను దూరం చేసుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్. అంజన్న తెలిపారు. బుధవారం గుడ్లబోరి రైతు వేదికలో క్లసటర్ పరిధిలోని రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో యాప్‌లో యూరియా బుక్ చేసుకున్న తర్వాత వచ్చే ఐడి నంబర్ ఆధారంగా డివిజన్ పరిధిలోని ఏ మండలంలోనైనా ఎరువులు పొందవచ్చని వివరించారు. కౌలు రైతులతో పాటు పట్టా లేని భూములకు కూడా పంట నమోదు ప్రక్రియ పూర్తయ్యాక యూరియా బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. రైతులు ఎరువులు తీసుకునే సమయంలో బుకింగ్ ఐడి నంబర్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ వెంట తీసుకురావాలని, యూరియా కోసం ఇబ్బంది పడకుండా ప్రతి రైతు ఈ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని కోరారు. క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన రేణుక ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం గ్రామంలో గత ఐదు రోజులుగా గౌడ కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు బుధవారం ముగిశాయి. మంగళవారం రాత్రి మహిళలు ఇంటికొక బోనం చొప్పున డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. బుధవారం ఉదయం ఆలయం వద్ద బైండ్ల కులస్తుల చేత పట్నాలు వేయించి మేకపిల్లను గావు పట్టారు. ఈ వేడుకల్లో గౌడ కులస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ సమీపంలోని తాటి చెట్టుపై గీతా కార్మికులు చేసిన విన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 13 మంది గీతా కార్మికులు ఒకరి తర్వాత ఒకరు తాటి చెట్టు ఎక్కి, పై నుంచి కల్లు కుండను మార్చుకుంటూ కిందకు దిగి ఆ కల్లును అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలతో జన్నారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గౌడ కులస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి జాతరకు ఘనమైన ఏర్పాట్లు

ప్రజాపక్షం/వేములవాడ: వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహాశివ రాత్రి జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణలు, భారీ గేట్లు, వాహనాలను సక్రమంగా నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే శివార్చన కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదిక (స్టేజ్) ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, స్వామిఅమ్మవార్ల రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా సానిటేషన్ చర్యలు, పారిశుధ్ధ్య పనులు, తాత్కాలిక మరుగుదొడ్ల (టాయిలెట్స్), సీసీ రోడ్ల సౌకర్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేస్తూ ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.




## జన్మదినానికి కొత్త నిర్వచనం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: సాధారణంగా జన్మదినాలను కేక్ కటింగ్‌లు, విందులతో ఆనందంగా జరుపుకుంటారు. అయితే ఒక విద్యార్థిని తన పుట్టినరోజును వినూత్నంగా, అర్థవంతంగా జరుపుకుని అందరికీ ఆదర్శంగా నిలిచింది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వంగల అక్షర తన జన్మదినాన్ని కేక్ కటింగ్ వంటి దుబారా ఖర్చులతో కాకుండా,జ్ఞానానికి బహుమతిగా మార్చాలని సంకల్పించింది. ఈ సందర్భంగా పాఠశాల గ్రంథాలయానికి రెండు కథల పుస్తకాలను అందజేసి తన ప్రత్యేకతను చాటుకుంది.విద్యార్థిని చేసిన ఈ మంచి కార్యాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ ప్రశంసించారు. ఆమె చర్య చదువుపై ప్రేమను పెంపొందించడమే కాకుండా, రాబోయే తరాలకు జ్ఞానాన్ని అందించే గొప్ప ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇతర విద్యార్థులు కూడా తమ పుట్టినరోజులను దుబారా ఖర్చులతో కాకుండా, అక్షరను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని సూచించారు.అనంతరం అక్షర తనకు విద్యాబోధ చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో 79శాతం పోలింగ్ నమోదు

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో 78.6 శాతం పోలింగ్ నమోదయ్యింది. చొప్పదండి పట్టణంలో మొత్తంగా ఓటర్లు 13916 ఉండగా 10960 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 28 పోలింగ్ స్టేషన్లలో పట్టణంలోని 14 వార్డుల ఓటర్లు ఓట్లు నమోదు చేసుకున్నారు. . అందులో మహిళలు 5731, పురుషులు 5229 ఓట్లు పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చి ఓట్లు నమోదు చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఓట్లు వేశారు. ఎన్నికల అధికారుల పర్యవేక్షణ, పోలీసు అధికారుల బందోబస్తుల మధ్య అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేయనుండగా అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

## జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు



ప్రజాపక్షం/జగిత్యాల : జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పెల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లోని 136 వార్డులకు అధికారులు 379 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో2,31,627 మంది ఓటర్లు ఉండగా 1,62,433 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో జిల్లాలో 70.13 శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. అత్యధికంగా జిల్లాలో ధర్మపురిలో 75.16 శాతం పోలింగ్ నమోదు కాగా మెట్‌పెల్లిలో 69.21 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## ఎమ్మెల్యే కృషితో స్మశాన వాటికలో బోరుబావి నిర్మాణం




ప్రజాపక్షం /మల్లాపూర్ : మండల కేంద్రంలోని స్మశాన వాటికలో నీటి సౌకర్యం లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే స్మశాన వాటికలో బోరుబావి నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారని సర్పంచ్ లక్ష్మణ్ అన్నారు.ఈ మేరకు బుధవారం స్మశాన వాటికలో బోరుబావి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ ఉప సర్పంచ్ సోమారెడ్డి పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు.దహన సంస్కారాలకు వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేలా నిధులను మంజూరు చేసి బోరుబావి ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు పాలకవర్గ సభ్యులు స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంపల్లి రాకేష్ ముష్కరి రమేష్ ముత్యాల గంగారాజం, ఎనుగంటి నరేష్,షబ్బీర్ ,శేఖర్, నాయకులు గంగా రాజం, నరేష్ చంద్రయ్య రాజేందర్ ,రాజేశ్వర్ ,లక్ష్మణ, రాకేష్ ,వెంకట్ రెడ్డి ,లక్ష్మణ్ ,తదితరులు ఉన్నారు.

## ఓటు వేసేందుకు క్యూ కట్టిన మహిళ ఓటర్లు



ప్రజాపక్షం/వేములవాడ: పురపాలక ఎన్నికల పోలింగ్ అత్యంత ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. వేములవాడ మున్సిపాలిటీల్లో ఉదయం ఏడు గంటల నుండే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. వేములవాడలో ఓటింగ్ సరళి చాలా వేగంగా ఉంది.1 గంట సమయానికే 22762 ఓట్లు అనగా 55.23 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 28 వార్డుల్లోని 58 పోలింగ్ కేంద్రాల్లో 40,877 మంది ఓటర్లకు గానూ, ఇప్పటివరకు 22762 మంది తమ ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికారులు, పోలీసులు ఏర్పాటు చేశారు. ఉదయాన్నే ఓటర్ల తాకిడి ఎక్కువగా ఉందని. ఓటు వేయాలని జనం ఉత్సాహం చూపిస్తుండటంతో, సాయంత్రం వరకు పోలింగ్ శాతం భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## అంగన్వాడీ టీచర్ అకారణంగా బాలునిపై దండన



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: అభం శుభం తెలియని బాలునిపై ఓ అంగన్వాడి టీచర్ దండించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పసిపిల్లలకు అక్షరాలు దిద్దించడం,పిల్లలకు జ్ఞానోదయాన్ని నేర్పించే అంగన్వాడి ఉపాధ్యాయురాలు తనప్రతాపాన్ని చూపడం తల్లితండ్రులు తీవ్ర ఆగ్రహం చేశారు.వివరాల్లోకి వెళితే స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి లక్ష్మి విజయ్‌కుమార్ దంపతుల కుమారుడు విద్వాన్ష్(3) సంవత్సరాల బాలుడిని ఎప్పటిలానే మంగళవారం పంపించారు.అంగన్వాడి టీచర్ సల్వానిరాణి బాలుడిని అకారణంగా కొట్టి గాయపరిచిందనికంటిభాగం వద్ద కమిలిపోయిన గాయాలు ఉన్నాయని,ఎల్లారెడ్డిపేటలో బుదవారం ఠాణాలో తల్లి తండ్రులు పిర్యాదు చేయగా కేసునమోదు చేశారు.ఇటీవల ప్రజాప్రభుత్వం గ్రామప్రథమ పౌరునికి అంగన్వాడిల పర్యవేక్షణ భాధ్యత అధికారాలు కల్పించింది.మరి పాలకవర్గం,ఉన్నతాధికారులు అంగన్వాడిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ధర్మపురిలో 75.16 శాతం పోలింగ్

ప్రజాపక్షం/ధర్మపురి : రాష్ట్రంలో జరుగుతున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో బుధవారం జరిగిన పోలింగ్ ధర్మపురి పురపాలక లో ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ముగింపు సమయమైన సాయంత్రం 5 వరకు 75.16 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలో మొత్తం 14,035 మంది ఓటర్లు ఉండగా పురుషులు 4827,మహిళా ఓటర్లు 5721,ఇతరులు 1 మొత్తం 10,549 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కోసం మొత్తం 29 కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు ఒక రోజు ముందే ఆయా పోలింగ్ కేంద్రాలకు సామగ్రితో సిబ్బందిని తరలించారు. ఓటింగ్ బుధవారం ఉదయం 7 గంటలనుండి సాయంత్రం ఐదింటి వరకూ జరగ్గా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు.విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. **ప్రలోభాలతో ఎర :** మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురిలోని 15 వార్డుల్లో బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా రకాలుగా ప్రలోభాలకు గురిచేసారని దానిలో భాగంగా ఒక్కో ఓటుకు 2 వేల నుండి 5 వేల దాకా నగదు, ఫుల్ బాటిల్ మద్యం,చీరెలు, వెండి గిన్నెలు, బియ్యం బస్తాలు ఇలా పలు రకాలుగా అందించి ఓటరును తమ వైపుకు తిప్పుకున్నట్లు పట్టణంలో ముచ్చటించుకుంటున్నారు.ఈసారి ఎన్నికలు చాలా కాస్లీగా ఉన్నాయని మున్ముందు సామాన్యులు ఎన్నికల్లో పోటీపడే పరిస్థితి ఉండదేమోనని చర్చ జరుగుతోంది.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

ప్రజాపక్షం/పెద్దపల్లి : జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో జ్యోతి నగర్ టిటిఎస్ జడ్.పి.హెచ్.ఎస్, పిటిఎస్ ఎన్టిపిసి ఎస్.టి క్వెయిర్స్,గౌతమ్ నగర్ లోని ప్రగతి పాఠశాల,రాంనగర్ లోని హాట్ హై స్కూల్, అమరావతి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల వరకు లక్షా 01 వెయి 470 మంది (56.49) శాతం తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 9.5%, 11 గంటలకు 24.31%, 1 గంట వరకు 42.12% పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ట భద్రతతో స్ట్రాంగ్ రూం కు తరలించే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం తహసీల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బుక్ చేస్తేనే యూరియా..? ప్రభుత్వం తెచ్చిన యాప్‌తో రైతన్న ఆగం...

**ప్రజాపక్షం/ములుగు:** పంటలకు ప్రధాన పోషకాలలో యూరియా ముఖ్యమైనది యూరియా బస్తా లేనిది పంటలు పండే పరిస్థితి లేదు. కానీ అలాంటి యూరియా బస్తా దొరకాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌తో అన్నదాతల పరిస్థితి అయోమయంగా మారింది. అసలు యాప్ అంటే ఎమిటో కూడా తెలియని పరిస్థితిలో అన్నదాతలు అయోమయంలో పడుతున్నారు. షాపుల్లో దొరకని యూరియా కోసం యాప్ ఎమిటని ప్రశ్నిస్తున్నారు. అసలే మొబైల్ లేని పేద రైతుల పరిస్థితి కడు ధీనంగా మారుతోంది. ఓటిపి కోసం ఎఈవో చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. పంటకు సరైన సమయానికి వేయాల్సిన యూరియా బస్తాలు ఆలస్యం అవడంతో పంట దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉందని గగ్గోలు పెడుతున్నారు. వేసిన పంటలకు తెచ్చిన అప్పులతో అయోమయంలో పడుతున్న రైతన్న ఇప్పుడు యూరియా బస్తాల యాప్ రావడంతో మాకు ఆత్మ హత్యే శరణ్యం అంటున్న పరిస్థితి నెలకొంటుంది.




**ఒక్కసారి బుక్ చేస్తే మరల ఆగల్సాందే....**

వరి పంట, ఇతర పంటలకు విస్తీర్ణాన్ని బట్టి యూరియా బస్తాలను యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. వరికి ఎకరాకు 1 బస్తా, మొక్కజొన్నకు 2 చొప్పున బస్తాలు కేటాయిస్తున్నారు. మరల కావాలంటే ఒక ఎకరంలోపు ఉన్న రైతులకు మాత్రం మొత్తంగా 2 బస్తాలు మాత్రమే కేటాయిస్తుండడంతో అది సరిపోదని రైతులు అంటున్నారు. యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం పాలన చేస్తుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**దయనీయంగా మారిన కౌలు రైతుల పరిస్థితి....**

భూమి లేకి కౌలుకు భూమి తీసుకొని పంటలు పండించుకునే రైతులు పరిస్థితి మాత్రం కడు ధీనంగా మారింది. వారు కౌలు చేస్తున్న భూ యజమానుల నుండి ఓటిపిలు అడిగి ఎందుకు అని ప్రశ్నిస్తూ ఓటిపి చేప్తే వారి అకౌంట్‌ల నుండి డబ్బులు పోతాయమే భయంతో ఫోన్ ఎత్తడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. ఇకా భవిష్యత్తులో వ్యవసాయం చేయాలంటే కష్టమేనని బాధపడుతున్నారు.

**ఆన్‌లైన్ చేసిన బస్తాలు రావడం లేదు....**

**సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మెడ సాంబయ్య**

యూరియా బస్తాల కోసం ఆన్‌లైన్ చేసుకుంటే ములుగు జిల్లా కేంద్రానికి వెళ్ళాలని అధికారులు చెప్పారు. అక్కడికి వెళ్ళిన కూడా యూరియా బస్తా దొరకలేదు. రైతులు వ్యవసాయం చేయద్దనే ఉద్దేశ్యంతోనే యూరియా కోసం యాప్‌లు తీసుకొచ్చి రైతులను ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తుంది. ఇప్పటికైనా సరిపడా యూరియా రైతులకు అందించాలి.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### 85.21 పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/ వరంగల్:** నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటి పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులలో మొత్తం 40968 ఓట్లు ఉండగా మహిళలు 18268, పురుషులు 16638, ఇతరులు 2 మొత్తం 34908 ఓట్లు పోలయ్యాయి. 85.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు, వర్ధన్నపేటలో 12 వార్డులకు గాను మొత్తం 10526 మంది ఓటర్లకు మహిళలు 4693, పురుషులు 4383 మొత్తం 9077 ఓట్లు పోలుకాగా 86.23 శాతం పోలింగ్ నమోదు అయింది. వరంగల్‌లో రెండు మున్సిపాలిటిలు కలిపి 85.42 శాతం మున్సిపాలిటి ఎన్నికల్లో పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు తెలిపారు.

## బచ్చన్నపేట పిహెచ్‌సిలో మొరాయించిన థైరాయిడ్ పరీక్ష యంత్రం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో థైరాయిడ్ పరీక్ష యంత్రం పనిచేయకపోవడంతో పేద రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా యంత్రం మరమ్మత్తుకు గురికావడంతో పరీక్షల కోసం వస్తున్న సామాన్యులు ప్రైవేట్ ల్యాబ్ లనుఆశ్రయించలేక ఇక్కడ పరీక్షలు జరుగక వెను తిరుగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం విషయం తెలుసుకున్న మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ సోమవారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. యంత్రం పనితీరుపై అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా మిషన్ పని చేయక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి రూపాయి ఖర్చు లేకుండా పరీక్షలు చేయించుకుందామని వచ్చే నిరుపేదలకు ఈ పరిస్థితి శాపంగా మారిందని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తక్షణమే థైరాయిడ్ యంత్రాన్ని బాగు చేయించాలని లేదా కొత్తది ఏర్పాటుచేసి రోగుల కష్టాలను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికలు జరుగుతుండడంతో, వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికలు జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు ఘన్పూర్ మున్సిపల్ సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు, ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ ఇంచార్జ్ అయిన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, ఏసిపిలు నర్సయ్య, భీం శర్మతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐలు వున్నారు.

**హరిత పోలింగ్ కేంద్రాన్నిసందర్శించిన సిపి**

మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రాన్ని, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. హరిత పోలింగ్ కేంద్రాన్ని అలంకరించిన తీరును పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఆనందం వ్యక్తం చేస్తూ, పెండ్లి పందిరి మాదిరిగా అలంకరించినట్లుగా వుందని.. తెలిపి హరిత పోలింగ్ కేంద్రం వద్ద ఇతర పోలీస్ అధికారులతో కలసి ఫోటో దిగారు.



## వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై నిశిత పర్యవేక్షణ

**ప్రజాపక్షం/వరంగల్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేటలలో ఏర్పాటు చేసిన మొత్తం 80 పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను, పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం కూడా నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలు




ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**ప్రజాపక్షం/నర్సంపేట:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే.శివ కుమార్ నాయుడు నర్సంపేటలో ఏర్పాటు చేసిన పర్యావరణహిత మోడల్ పోలింగ్ స్టేషన్, గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో



ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/ములుగు :** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ములుగు జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ములుగు మున్సిపాలిటీలో గల పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ములుగు పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల, బండారుపల్లి, జీవంతరావుపల్లి ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్‌పి భద్రతా ఏర్పాట్లు, సిసి కెమెరాల అమరిక, పోలీస్ బందోబస్తు, ఓటర్ల రాకపోకల నియంత్రణ తదితర అంశాలను సమీక్షించారు. స్థానిక పోలీస్ అధికారులకు ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్ట విరుద్ధ కార్యకలాపాలు డబ్బుల లేదా మద్యం పంపిణీ వంటి చర్యలపై కఠిన నిఘా పెంచాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల నిర్వీర్యత, పెరుగుతున్న ధరలు నిరుద్యోగానికి వ్యతిరేకంగా నేడు జరగనున్న సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం సమర భేరిగా జయప్రదం చేయాలని ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాల వలన కార్మికుడు, రైతు, పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. కార్మిక హక్కులపై సాగుతున్న దాడులకు సమ్మె రూపంలో గట్టి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు తోట వెంకన్న, మనుబోతుల యాకాంబరం, తోట రవి, కూస వెంకన్న, తోట మహేందర్, కొమ్ముల చిన్నారి, ఉసిల్ల నర్సయ్య, దాసరి సురేందర్, గోసుల భద్రయ్య, తోట దుర్గయ్య, సంతోష్, మనుబోతుల శ్రీను, సదిరం స్వామి, అందే స్వామి, నరేష్, ఎదరబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఏఐటియూసి సిపిఐ అనుబంధ సంఘాల పిలుపును కార్మికులు, ప్రజా సంఘాలు స్వీకరించి ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను సంపూర్ణంగా విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఖాతాదారులు కెవైసి చేయించుకోవాలి



**ప్రజాపక్షం/రాయపరి:**ఖాతాదారులు బ్యాంకుల్లో కేవైసి చేయించుకుంటేనే ఖాతా అప్‌డేట్ అయి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, సంక్షేమ పథకాలు ఖాతాలో జమ అవుతాయని ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో వర్ధన్నపేట సిఫ్ఎల్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్(ఎఫ్ఎల్‌డబ్ల్యూ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసిని అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసి పూర్తయితే ఖాతా యాక్టివ్‌గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి నేరుగా ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట సిఫ్ఎల్ కౌన్సిలర్ ఐత కమలాకర్ మాట్లాడుతూ కేవైసి అప్‌డేట్‌తో పాటు అవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ తోట సోమ నరసయ్య, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.